# మంచి మొగుడు

అవధానుల సుధాకరశాస్త్రి



తెలివిగల పిల్ల అనిపించుకుని, మంచి మార్కులు తెచ్చుకున్న కామేశ్వరి చదువు పదోతరగతితో ఆగిపోయింది దానికి అక్కడితో ఫుల్‌స్టాప్ పడిపోయింది. అందుక్కారణం సిరిపురంలో కాలేజీ సౌకర్యం లేకపోవడమే.

కాలేజీలో చదువుకోవాలని ఆ పిల్లకెంత ఉబలాటంగా వున్నా లాభం లేకపోయింది. కాలేజ్ లైఫ్ అనుభవించే అదృష్టం పట్టలేదామెకి

టౌన్‌లో కాలేజీ లేకపోలేదు. కాని, ప్రతి రోజూ అయిదుమైళ్ళు వెళ్ళి, రావడమంటే మాటలు కాదంటూ— ఆ అమ్మాయి తల్లిదండ్రులు అందుకు నిరాకరించారు ఫలితంగా— కామేశ్వరి గడపదాటే అవసరం తప్పింది. పత్రికలు, నవలలు ఆమెకి కాలక్షేప సాధనాలుగా ఉపకరించేయి. యింట్లో రేడియో వుంటుంది. అదెప్పుడూ మోగుతూనే వుంటుంది. క్షణంసేపు కూడా అక్కడ్నుంచి కదలదు కామేశ్వరి. పదహారేళ్ళు నిండుతున్న కూతుర్ని చూస్తూ స్థిమితంగా వుండలేక సంబంధాలు వెదకమని భర్తని పోరసాగింది కామేశ్వరి తల్లి

ఆయన స్వతహాగా బద్ధకం మనిషి. ఓపిక తక్కువ భోజనానికి లేవమంటే కూడా చిరాకు అయిదారు పిలుపులయ్యాక ఇక గత్యంతరం లేనట్టు లేస్తాడు.

భర్త సంగతి ఆమెకి తెలీదు కనకనా! అందుకే ఆ బాధ్యతని పెద్దల్లుడికి అప్పగించింది

ఇలాంటి విషయాల్లో ఎంతో ఉత్సాహంగా పెద్దరికం వహించే ఆ యింటి పెద్దల్లుడు సత్యనారాయణ – ఓపిగ్గా ఓ నెల్లాళ్ళు తిరిగి, కామేశ్వరికి అన్నివిధాలా అనువైన సంబంధం వెదికి పట్టుకొన్నాడు

సిరిపురంలో పెండ్లి చూపులు ఏర్పాటయ్యాయి.

కుర్చీలోవున్న సారధి, చాపమీద కూర్చున్న కామేశ్వరి .. ఇద్దరి తలలు ఒకేసారి పైకి లేచాయి ఒకక్షణంలో కళ్ళు-కళ్ళు కలుసుకున్నాయి చూపులు చిక్కబడినయి రెండు మనసులూ మధురంగా స్పందించేయి

ఇరుపక్షాల పెద్దలకి ఓపని తప్పింది వారిద్దరి అంగీకారం ఇక వేరే అడగాల్సిన పని లేకపోయింది

అక్కడికక్కడే తాంబూలాలు పుచ్చుకున్నారు

సారధి కళ్ళతోనే కామేశ్వరిదగ్గర వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోయాడు

రెండు నెలలు గిర్రున తిరిగిపోయాయి...

నిశ్చయించుకున్న ముహూర్తం వచ్చేసింది,

సిగ్గుల మొగ్గలా తలవంచుకు కూర్చున్న కామేశ్వరి మెళ్ళో మూడుముళ్ళు వేశాడు సారధి

కుమారి–శ్రీమతి అయింది

కన్నెపిల్ల–ఇల్లాలుగా మారింది

కామేశ్వరి సారధికి అర్ధాంగి అయింది

కొత్త పెళ్ళికూతురిగా ఓపక్క సంతోషం చిందులు వేస్తుంటే, మరోపక్క కన్నవాళ్ళని అయినవాళ్ళని వదిలి, ఎక్కడో కొత్త చోటికి, కొత్త మనుష్యుల మధ్యకి వెళ్ళిపోతున్న దుఃఖం సుడులు తిరుగుతుండగా గడపబోయే వైవాహిక జీవితపు తీపి ఊహలు ఆ విచారాన్ని కొంత వరకు పోగొట్టాయి

భాగ్యనగరంలో, ఓ ముచ్చటైన రెండు గదుల అద్దె యింట్లో వారి కొత్త కాపురం శ్రీకారం చుట్టుకుంది

* * *

సారధి ఓ ప్రఖ్యాత అండర్‌టేకింగ్‌లో ఉద్యోగి. ఆ ఉద్యోగం లభించినందుకు అందరూ అతని అదృష్టాన్ని పొగుడుతారు. అతని సర్వీసు ఒక సంవత్సరం మాత్రమే. అతనికొచ్చే జీతం తొమ్మిదొందలు. ఏడాదికి

పద్దెనిమిది వందలదాకా బోనస్ వుంటుంది.

ఈ మధ్యనే ఓ స్కూటర్ కొన్నాడు సారథి ఆఫీసు టైం కాగానే స్కూటరుని యింటికేసి పరుగెత్తిస్తాడు ఓ క్షణం మధ్యలో ఎక్కడా వృథా పోనివ్వడు అతని వయసు, మనసు కామేశ్వరి వెచ్చని కౌగిలి కోసం ఆత్రత పడుతూంటుంది.

ఆఫీసులో పడిన శ్రమనంతా - ఆమె లేపి పెదవుల్ని ముద్దాడుతూ మరచిపోతాడు.

కామేశ్వరి పరిస్థితీ అంతే. పగలంతా అతని రాకకోసం క్షణాలు లెక్కపెడ్తూ, పొందిన మధురానుభవాలని గుర్తు చేసు కుంటూ కాలక్షేపం చేస్తుంది

ఇలా వారిద్దరూ— ఆకలి, నిద్రలనివదిలి, మనసుని వయసుకి అప్పగించి, కోరికలకి కళ్ళెం వొదిలి, యథేచ్ఛగా సుఖ సామ్రాజ్యం ఏలుతున్నారు

ఓ శెలవురోజు మధ్యాహ్నం పూట... ప్రణయ లోకాల్లో విహరిస్తున్న సమయంలో—

బయట కాలింగ్ బెల్ మోగింది. అను భూతి చెరిగింది.

తమ యింటికి వచ్చే అతిథులెవరో!? అని

## మంచి మొగుడు

ఆశ్చర్యపోతూ వెళ్ళి తలుపు తీసింది కామేశ్వరి

ఎదురుగా ఓ అపరిచిత స్త్రీ.. పాతికే ళ్ళుంటాయి. మంచి ఆకర్షణీయంగా వుంది ఆమె చేతుల్లో ఓ ఏడాది వయసున్న బాబు

భార్య అక్కడే, అలాగే నిలబడిపోవడంతో, తనూ లేచి ఇవతలికొచ్చాడు సారథి

ఆ స్త్రీని చూడ్డంతోనే అతని ముఖం విప్పారింది "..ఓ నువ్వా ప్రమీలా! రా లోపలికి!" అంటూ అభిమాన పూర్వకంగా ఆహ్వానించేడు కామేశ్వరి పక్కకి తొలగి దారిచ్చింది ఆమె లోపలి కడుగు పెట్టింది.

అయిష్టతని సూచిస్తూ మొహం ముడుచుకుంది కామేశ్వరి ఎవరీమె? భర్తతో ఎలా పరిచయం? ఇప్పుడు తమిం టికి ఎందుకోసం వచ్చింది? ఆమెలో ఈ ప్రశ్నలు తలెత్తాయి

సారథి వారిరువుర్ని ఒకరి కొకరు పరి చయం చేసాడు

ఆమె ప్రశ్నలు కొన్నింటికి సమాధానాలు దొరికినయి

ఇద్దరూ ఒకే ఆఫీసులో పని చేస్తున్నా రట భర్త ఆహ్వానాన్ని పురస్కరించుకునే ఆమె ఇప్పుడు వచ్చిందట

"ఇంత తొందరగా మా ఇల్లు పావనం చేస్తావనుకోలేదు" సమాధానంగా అన్నాడు సారథి, నవ్వుతూ.

"నీ సెలక్షన్ ఎలా వుందో చూడాలనే ఆత్రత" చూపులు కామేశ్వరి మీదకు మళ్ళిస్తూ అంది ప్రమీల

వారిద్దరూ అలా చనువుగా, ఏకవచనంతో మాట్లాడుకోవడం కామేశ్వరికి ఎంతమాత్రం నచ్చలేదు

"ఎలా వుంది?" కుతూహలంగా అడిగేడు సారథి

"కాఫీన్ని మంచినీళ్ళు కావాలి" అంది, అడిగినదానికి జవాబు చెప్పకుండ కామేశ్వరి ఆ పని మీద వంటింటి కేసి వెళ్ళగానే —

"హండ్రెడ్ పర్సెంట్ ఓ కె" అంది

సారథి కళ్ళు సంతృప్తిగా గర్వంగా చూసాయి కామేశ్వరి మంచినీళ్ళ గ్లాసుతో వచ్చింది


ఆమె గ్లాసందుకోగా, సారథి చొరవగా ఆమె ఒళ్ళోని బాబుని తీసుకున్నాడు. ఆ సమయంలోనే కామేశ్వరి కళ్ళు వారిరువుర్ని


మీ కేశ సౌందర్యాభివృద్ధికి కొబ్బరినూనె కంటె అతి ఉత్తమమైనదేది?

# కేశవర్ధినిని

## చేర్చిన కొబ్బరినూనె

DBM 6119/TG






ఔను! మీరు ప్రతి నిత్యమూ తలకు రాసు కుంటున్న కొబ్బరినూనెలో కొన్ని చుక్కలు కేశవర్ధినిని కలపండి. తల చర్మానికి అంటే టట్టుగా తలకు రాసుకోండి

ఇదే అందంగా తల వెంట్రుకలు పెరగడానికి సాంప్రదాయిక రహస్యము—కేశవర్ధిని. వెంటనే ఒక బాటిల్ కేశవర్ధినిని కొని వాడండి.





కేశవర్ధినీ ప్రోడక్ట్స్
మద్రాసు-600 087

# ఫోర్‌హేన్స్ పళ్లడాక్టరు సృష్టించిన టూత్‌పేస్టు





## పళ్లను శుభ్రపరచడమేకాక చిగుళ్లను దృఢపరచడానికి తోడ్పడుతుంది

**చిగుళ్ల బాధల వల్ల ఆరోగ్యమైన పళ్లుకూడా ఊడిపోవచ్చు**




పళ్ల డాక్టర్లు ఏమంటున్నారంటే పళ్లను చక్కగా శుభ్రం చేసుకోకపోతే పళ్ల, చిగుళ్ల చుట్టూ పాకీ అనబడే సూక్ష్మజీవుల పొర ఏర్పడుతుంది. దీన్ని అశ్రద్ధ చేస్తే పళ్లు గారకడతాయి. ఇది చిగుళ్లను బలహీనపరుస్తుంది. ఫలితంగా ఆరోగ్యమైన పళ్లు కూడా పట్టు తప్పి పడిపోవచ్చు. చిగుళ్ల బాధలు అనారోగ్యానికి దారి తీయవచ్చు.

**ఫోర్‌హేన్స్ చిగుళ్లను రక్షిస్తుంది**



డాక్టర్ ఫోర్‌హేన్స్ యొక్క అద్వితీయమైన ఫార్ములాలోని ప్రత్యేకమైన అస్ట్రింజంట్ చిగుళ్లను దృఢపరచి, చిగుళ్ల బాధలు నివారించడానికి తోడ్పడుతుంది. అందేత, ఫోర్‌హేన్స్ టూత్‌పేస్టు, ఫోర్‌హేన్స్ డబుల్ యాక్షన్ టూత్‌బ్రష్‌తో మీ పళ్లను బ్రష్ చేసుకొని చిగుళ్లని మాలిష్ చేసుకోండి.

267F-222 TEL




ఫోర్‌హేన్స్ చిగుళ్లకోసం

Regd T M Geoffrey Manners & Co Ltd


## మంచి మొగుడు

నిశితంగా పరీక్షించేయి అతని చేతులు ఆమెని ఎక్కడైనా తాకుతాయేమోనని వెదికేయి

ఆ బాబు సారధి దగ్గర బాగా మాలిమి అన్నట్టు– హుషారుగా కేరింతలు కొడుతూ, ఆడుకోసాగేడు

సంభాషణ ఎక్కువగా వారిద్దరి మధ్యనే సాగింది

కామేశ్వరి పొడి పొడిగా మాట్లాడింది

ఓ అరగంట కూర్చుని వెళ్లిపోయింది ప్రమీల ఆమె అలా గడప దాటుతుండగానే, కామేశ్వరి భర్త మీద దాడి చేసింది

"ఆవిడగారు ఎందుకొచ్చినట్టు ?"

"మనని చూసిపోదామని" మామూలు ధోరణిలో జవాబిచ్చేడు సారధి

"అదే ఉద్దేశముంటే దొంగలా ఎందుకు రావాలి ? మొగుణ్ని వెంటబెట్టుకుని రాలే దెందుకని ? ?" స్నీరింగ్‌లా అడిగింది

సారధికి బాధ కలిగింది తన భార్య దృష్టిలో దొంగ ముద్ర పొందిన ప్రమీల పట్ల జాలి కలిగింది

"ప్రస్తుతం ఆమె భర్తకి దూరంగా వుంటున్నది. ఇద్దరి మధ్య స్పర్థలొచ్చాయి" అతని కంఠం సానుభూతిగా పలికింది

కామేశ్వరి మొహంలో ఏవో నీడలు కదిలేయి. "ఆమె కొడుకుని అలా ముద్దులాడేరు. ఆ బాబంటే మీ కంత ప్రేమా ?" ఆరాగా అడిగింది

సారధి చిరాగ్గా చూసాడు.

"పసిపిల్లలెవర్ని చూసినా నా కిష్టమే?" చెప్పాడు.

కాని, ఆ సమాధానం ఆమెని కన్విన్స్ చేయలేక పోయింది ఆమెమనసు మూర్ఖంగా ఆలోచిస్తోంది, అది అనుమానపు మంటలతో సలసలా కాగిపోతోంది ఆ వేడిలో ఆమె విచక్షణా జ్ఞానం కోల్పోయింది– సంస్కారం కాలిపోయింది. ఆమె బుర్రలో చీడ పురుగు లాంటి ఆలోచనొకటి కలిగింది.

"భర్తతో కాపురం చేయకుండానే బాబెలా పుట్టాడు మీ స్నేహితురాలికి...?" నిశితంగా చూస్తూ అడిగింది కామేశ్వరి దానికి సమాధానం కూడా ఆ చూపుల్లోనే ఇమిడి వుంది ఈ పుణ్యం కట్టుకుంది నువ్వు కాదా? అనే భావాన్ని వ్యక్తం చేసాయి ఆ చూపులు

భార్య ఇలా అసహ్యంగా ఆలోచించడం

సారధికి బాధ కల్గించింది. ఒక దోషిలా భావించి ఆమె తనని క్రాస్ ఎగ్జామిన్ చేయడం అతనికి నచ్చలేదు.

"చాలా దారుణంగా మాట్లాడుతున్నావ్ కావ్! ఆమె భర్తతో విడిపోయింది రెండు నెలల క్రిందటే..." సారధి సమాధానం విని, ఆమె మౌనంగా వుండిపోయింది అతనూ మాట్లాడలేదు. ఇరువురూ ఎడమొహం, పెడ మొహంగా ప్రచ్ఛన్న యుద్ధం చేసారు

* * *

ఆ సంఘటనతో వారి సంసార జీవితంలో మొదలైన అపశ్రుతికి మరో సంఘటన జత కలిసింది

ఆ రోజు శనివారం–

సాయంత్రం 5-15 ని॥లకి సారధి స్కూటర్ యింటి ముందు ఆగింది. కామేశ్వరి ఎదురువెళ్ళింది. ఆమె అందంగా తయారై వుంది ఆ రోజు వారికి సినిమా ప్రోగ్రాం వుంది. భర్త చేతిలో పాలడబ్బా వుండటం చూసి ఆశ్చర్యపోయింది కామేశ్వరి

"... ఇదెందుకు తెచ్చారు ?.. " అడిగింది. పుట్టబోయే పిల్లల కోసమని ప్రస్తుతంచే జాగ్రత్త పడుతున్నాడా ఏమిటి? అనిపించిందామెకి.

కాని, అతని సమాధానం మరో రకంగా వచ్చింది.

"ప్రమీల బాబు కోసం! మార్కెట్లో ఎక్కడా దొరకడంలేదు కదా! తెచ్చిపెట్టమని నన్ను అడిగింది."

కామేశ్వరి ముఖం చేదుమాత్ర మింగినట్టుగా మారింది

"అయితే ఆవిడ రేపొస్తుందన్నమాట మనింటికి!" దీర్ఘంతీస్తూ అంది.

"లేదు. రేపు శలవేకదా! నే వెళ్ళి ఇచ్చి వస్తాను" అతని సమాధాం వింటుంటే ఒంటికి కారం రాసినట్టుగా వుంది కామేశ్వరికి

ఆమె పట్ల భర్త చూపిస్తున్న శ్రద్ధాసక్తులకి ఒళ్ళు మండింది కామేశ్వరికి. ఇద్దరి మధ్య ఏదో సంబంధం వుందని రూఢీ చేసుకుంది.

ఆమెకి దుఃఖం వచ్చింది. పిల్లిద్దరూ కలిసి తనని దగా చేస్తున్నారనిపించింది. తనని పెళ్ళి చేసుకుని అతను తన గొంతు కోశాడనుకుంది.

తనకి తలనొప్పిగా వుందని అబద్ధమాడింది కామేశ్వరి. అతనెంత ప్రతిమాలినా

## మంచి మొగుడు

సినిమాకు రానంది. సారధి కోపంతో టిక్కెట్టు చింపేసి ఎటో వెళ్ళాడు.

* * *

"సుజాతా నర్సింగ్ హోం" ఆవరణ దాటి రోడ్డుమీది కొచ్చింది కామేశ్వరి.

"రిక్షా కావాల్సామ్మా..."

ఎక్కి కూర్చుంది రిక్షా కదిలింది

ఆమెకి చాలా సంతోషంగా వుంది. మనసులో ఓ వింత అనుభూతి కల్గుతోంది.

ఆమె అమ్మ కాబోతోంది

రెండ్రోజుల్నుంచి ఒంట్లో అదోలా వుంటే, పరీక్ష చేయించుకోవడం కోసం వచ్చింది. లేడీ డాక్టర్ కన్ఫర్మ్ చేసి చెప్పింది.

సారధికి ఆ సంతోష వార్త చెబితేగాని తన భారం తగ్గదు

అంతులేని సంతోషంలో తేలిపోతూ మెల్లిగా వాస్తవంలోకి వచ్చింది కామేశ్వరి రిక్షా పోతూనే వుందింకా మెయిన్‌రోడ్డు వాహనాలతో రద్దీగా వుంది ఆమె కళ్ళు వీధి చివరి వరకు దృష్టిని సారించేయి.

సరిగ్గా ఆ సమయంలోనే ఓ స్కూటర్ వీధి మలుపు తిరిగి కనుమరుగయింది. ఆ స్కూటర్ తన భర్తదే దాని మీద వున్నది కూడా అతనే. విశేషం అది కాదు

అతన్ని అనుకుని, చేరువగా వెనక సీట్లో ప్రమీల కూర్చుని వుంది.

కామేశ్వరి మనసు విషపూరితం అయిపోయింది. ఆవేశం సెగలు, పొగలు విరజిమ్మింది.

ఇక వారిద్దర్నీ క్షమించి వూరుకోలేకపోయింది ఆమె సహనం హద్దులు దాటింది. అప్పటివరకు ఆమె మనసులోని ఆనందం ఆవిరయిపోయింది భర్త మీద గౌరవం అన్నది లేకుండ, తుడిచి పెట్టుకుపోయింది

నీతి, నియమం లేని ఓ మగవాడి మూలంగా తను గర్భవతి కావడమా? ఛీ...ఛీ...! అంటూ ఏవగించుకుంది

రిక్షా యిల్లు చేరేలోపు ఆమె ఒక నిర్ణయాని కొచ్చింది.

బట్టలు మడతపెట్టి, సూట్‌కేస్‌లో సరుకుంటున్న కామేశ్వరిని ఆశ్చర్యంగా చూసాడ సారధి.

"ఏమిటిది ?"

"ప్రయాణం" చెప్పింది.

"ఇంత హఠాత్తుగా ?"

"అవును, మళ్ళీ ఇక వచ్చేది లేదు" ఖచ్చితంగా చెప్పింది.

అయోమయం, భయం చుట్టుముట్టాయి సారధిని.

"ఎందుకని ?" గంభీరంగా ప్రశ్నించేడు.

"మీరు కల్పించిన పరిస్థితే. ప్రమీలతో హాయిగా వుండండి" అంది అక్కసుగా.

"ఏమిటా పిచ్చి వాగుడు ?"

"జరుగుతున్న భాగోతమే ! నా కంతా తెలుసు."

అకారణంగా తనని నిందిస్తూ, అర్థరహితంగా మాట్లాడుతున్న భార్యమీద కోపం వచ్చింది సారధికి. పరాయి స్త్రీతో తన! అక్రమ సంబంధం అంటగట్టి, నేరారోపణ చేసినందుకు ఆగ్రహ పూరితుడయ్యేడు.

కాపురానికొచ్చాక మొదటిసారిగా– భర్త వాగ్ధాటికి కామేశ్వరి నోరు తెరుచుకుని చూస్తుండి పోయింది.

"ఏం తెలుసే నీకు? భర్త ఆఫీసుకి వెళ్ళింది మొదలుకొని, కొంపకి చేరేదాకా వక్రంగా ఆలోచించడం !

పనీ, పాటా లేకుండా యింట్లో వుంటూ దేంతో తిరుగుతున్నాడు? దేనివల్లో పడ్డాడు

## నిరీక్షణ

నా దృష్టి
వెనక్కి మరలి
అంతర్గతమైన — నీ
అందాలను స్పృశిస్తుంది.

నా మనస్సు
పూర్వాశ్రమాన్ని చేరి — ఆ
మధురానుభూతిని
మననం చేసుకుంటుంది.

నా హృదయం
నీ ఆలయమై
నీ దివ్య రూపాన్ని
ప్రతిష్ఠించుకుంటుంది.

నేను — నా సర్వస్వాన్ని
నీకే అర్పిస్తూ
నిన్నే ఆరాధిస్తూ — నీకై
నిరీక్షిస్తున్నాను.

— దొడ్డంకి వెంకట్రావ్

లేక దేంతో ప్రయాణం సాగిస్తున్నాడు— అని ఆరాలు తీయడం...

ఏ వగలాడి ఆకట్టుకుందో, ఏ వయ్యారి లొంగదీసుకుందో అనుమానం...

ఉద్యోగం కోసం బయటివెళ్లే మగవాడి గురించి ఏందుకింత తక్కువగా ఆలోచిస్తారు? మాకేనా అంత కేరక్టర్ లేంది?

పోనీ పతివ్రతలు మీ ఆడవాళ్లే వను కుందాం! అప్పుడైనా మగవాడు చెడిపోకూడదే!

మీరు అనుమానించేది మీ భర్తల్నికాదు మీ జాతివే. మిమ్మల్ని మీరే అవమానించు కుంటున్నారు...''

---




శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధాన మంత్రి)

# బలహీన వర్గాలకు చేయూత

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 20సూత్రాల ఆర్థికకార్యక్రమాన్ని అమలు జరపడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా బలహీనవర్గాల సంక్షేమానికి ఇటీవలి సంవత్సరాలలో అమోఘమైన పథకాలెన్నింటినో అమలు జరుపుతున్నారు.



శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

## సంక్షేమ కార్యక్రమాలలోని కొన్ని ముఖ్యాంశాలు :

★ మిగులు భూముల పంపిణీ : 74,062 మంది షెడ్యూలు కులాలవారికి 1.05 లక్షల ఎకరాలు 24,371 మంది షెడ్యూలు తరగతుల వారికి 39.9 వేల ఎకరాలు. 40,871 మంది వెనుకబడిన తరగతుల వారికి 58.7 వేల ఎకరాలు

★ ప్రభుత్వ భూముల పంపిణీ : 4,63,672 మంది బలహీనవర్గాల ప్రజలకు 8.11 లక్షల ఎకరాలు.

★ 12 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ, వారిలో చాలా మంది బలహీన వర్గాల వారికి చెందినవారు ఉన్నారు.

★ 12,701 మందిని వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించారు. ఇంతవరకు 5,800 మందికి పునరావాసం కల్పించారు.

★ వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల అమలు : వారిలో చాలామంది వెనుకబడిన తరగతుల వారు ఉన్నారు.

★ ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకానికి వెనుకబడిన తరగతులవారికి ఇచ్చే రిజర్వేషన్లను మరో 10 సంవత్సరాలకు పొడిగించారు.

★ వర్ణాంతర వివాహాలు చేసుకునేవారికి ప్రోత్సాహం కల్పిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈనాడు బడుగువర్గాలవారు ఎంతో ఉత్సాహంతో ముందడుగువేస్తూ ఉజ్జ్వల భవిష్యత్తువైపు పయనిస్తున్నారు.

సమాచార, పౌర సంబంధశాఖ డైరెక్టరుచే ప్రకటితము.

DIPR NO. 45701/Advt/CI-3/81



మీరు నిత్యంప్రేమించే సువాసన
లావణ్యా
బ్యూటీ టాల్కమ్ పౌడర్
SUVARNA
HIRUSAH ENTERPRISES
KANCHIPURAM-631 501



బైద్యనాథ్
చ్యవన్‌ప్రాశ్
స్పెషల్

- శరీర కండరములను బలపరుచును. శక్తివంతముగా చేయును.
- శరీరమునకు శక్తిని ప్రసాదించి రోగ క్షమతను కలుగచేసి, పునరుజ్జీవనము కలుగ చేయును.
- దగ్గు, జలుబు మొదలగు శ్వాసకోశ వ్యాధులనుండి కాపాడును.
- పాండు, మరియు కాల్షియం తగ్గుదలలో అత్యంత ప్రయోజనకారిగా నుండును.
- సహజమైన వనమూలికలచే తయారు చేయబడి నందున సులభముగా జీర్ణమగును.



కుటుంబాని కంతటికీ
ఉత్తమమైన ఆయుర్వేద టానిక్
INTERMARK/CHS/13T

## మంచి మొగుడు

కామేశ్వరి మొహం కందగడ్డలా అయింది. భర్త చేత ఇన్నిమాటలు అనిపించుకున్నందుకు ఉక్రోషం కలిగింది.

"నిన్న ఆవిడగారితో మీ స్కూటర్ ప్రయాణం నేను కళ్లారా చూసాను" అంది రోషంగా.

సారధి తొట్రుపడలేదు. ప్రశాంతంగా చూసాడు.

"అబద్ధమని నేను అన్నానా! ఆఫీసులో వుండగా ఆమెకి ఫోన్ వచ్చింది— బాబుకి ప్రాణాపాయంగా వుందని. నాకు విషయం తెలిసింది. మానవత్వం వున్న మనిషిగా— వెంటనే ఆమెను బిడ్డ దగ్గరకు చేర్చాను..." వివరించేడు.

కళ్ళు మోసం చేస్తాయని, చూసినప్రతిదీ నిజం కాదని గ్రహించింది కామేశ్వరి. తన తొందరపాటుకి సిగ్గు కలిగింది. ఇంత మంచి మొగుడినా తను అనుమానించింది?

అంతలో "సార్" అని బయట నుండి పిలుపు వినబడ్డది.

వచ్చింది ఆఫీసు అటెండర్, కబురు తెచ్చాడు— ప్రమీల బాబు చనిపోయాడని.

సారధి షాక్ తిన్నాడు. నోటి మాట రాలేదు. ఆ వార్త విని కామేశ్వరి కూడా చలించిపోయింది. అప్పుడే అనుభవంలోకి వస్తున్న మాతృత్వపు మమకారం— గర్భ శోకాన్ని అర్థం చేసుకునేందుకు తోడ్పడింది.

"మనం అక్కడికి వెళ్దాం" భర్తని కోరింది. సారధి అపనమ్మకంగా చూసాడు.

ఆమె దగ్గరకొచ్చి అతని చేతినందుకుంది. "నన్ను క్షమించండి!" అంటూ చిన్నగా ముద్దు పెట్టుకుంది. అనునయంగా భార్యని దగ్గరకు తీసుకున్నాడు సారధి.

వారు వెళ్ళేసరికి ప్రమీల దుఃఖసాగరంలో వుంది. ఏ తల్లికైనా సహజం ఆ కడుపు కోత.

పిల్లలు పుడితే దంపతుల మధ్య కలతలు కలహాలు వుండవంటారు.

కాని ఇప్పుడందుకు వ్యతిరేకంగా జరిగింది.

అప్పటివరకూ అభిప్రాయ భేదాలతో దూరమైపోయిన ఆ భార్యాభర్తలు కలిసారు.

అతను ప్రమీల కన్నీటిని చేత్తో తుడుస్తూ ఓదారుస్తుంటే సంతోషించకుండా వుండలేక పోయారు— సారధి దంపతులు.